# అలా కాదు.. ఇలా చేయండి: ఎమ్మెల్యేలకు చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి–నవభూమి:** మంచీచెడులు చర్చిస్తూ.. తన వద్ద ఉన్న నివేదికల ఆధారంగా టీడీపీ ఎమ్మెల్యేల పనితీరును విశ్లేషిస్తూ వారితో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహిస్తున్న భేటీలు కొనసాగుతున్నా యి. ఇప్పటి వరకు 18 మంది ఎమ్మెల్యేలతో సమావేశాలు నిర్వహించారు. ఉత్తమ పద్ధతులు ఆచరిస్తున్న ప్రజాప్రతినిధుల నుంచి ఆ వివరాలూ తీసుకుంటున్నారు. బాగా చేస్తున్నారంటూ అభినందిస్తున్నారు. సుమారు గంటపాటు జరుగుతున్న భేటీల్లో ప్రతి అంశాన్నీ వివరించి సరిచేసుకోవాల్సిన అంశాలను నిర్మొహమాటంగా వివరిస్తున్నారు. ఓ మంత్రితో భేటీలో.. 'తొలిసారి ఎమ్మెల్యేవైనప్పటికీ యువకులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో మంత్రి పదవి ఇచ్చాను. కానీ మీ పనితీరు ఆశించిన స్థాయిలో లేదు. మీది కీలకమైన నియోజకవర్గం.. ప్రత్యర్థి కూడా బలమైనవాడే. అలాంటిచోట మరింత సమర్థంగా పనిచేయకపోతే చాలాకష్టం. ప్రజాజీవితంలో ఉన్నప్పుడు మన వ్యక్తిగత వ్యవహార శైలిని కూడా మార్చుకోవాలి. లేకుంటే రాజకీయంగా చాలా ప్రభావం పడుతుంది' అని చంద్రబాబు వివరించారంటే ఆయన క్షేత్రస్థాయి నుంచి ఎంత పకడ్బందీగా వివరాలు తెప్పించుకుంటున్నారో అర్థమవుతోంది. సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేలకూ మినహాయింపు లేదు. వారి ప్లస్సులు.. మైనస్సులనూ సీఎం వివరిస్తున్నారు. మంగళవారం నరసరావుపేట, పాతపట్నం ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, మామిడి గోవిందరావుతో సమావేశమయ్యారు.

## తడిచెత్తా పొడి చెత్తలపై చాటపర్రు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం

### పంచాయతీ కార్యదర్శి పెంటపాటి శ్రీనివాస్ వర్మ





**దెందులూరు జులై 22 నవభూమి :** చాటపర్రు గ్రామస్తులందరూ తమ ఇంటిలోని చెత్తను తడి చెత్తగా పొడి చెత్తగా వేరువేరుగా అందించాలని చాటపర్రు గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలందరూ పారిశుధ్య పరిరక్షణ కృషి చేయాలని చాటపర్రు గ్రామ పంచాయతీ కార్యదర్శి పెంటపాటి శ్రీనివాస్ వర్మ అన్నారు. మంగళవారం దెందులూరు నియోజకవర్గంలోని ఏలూరు రూరల్ మండలం చాటపర్రులో స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య పరిరక్షణకు తడి చెత్త పొడి చెత్తలను ఇంటింటికి వెళ్లి చేత్త సేకరణ కార్యక్రమంలో చాటపర్రు. పారిశుధ్య కార్మికులు చెత్త సేకరణ పనులను నిర్వహించారు. దీంతోపాటు తమ పంచాయితీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మీద షాపులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి పెంటపాటి శ్రీనివాస్ వర్మ తెలిపారు. పారిశుధ్య పరిరక్షణ పనులను ఉదయం 6 గంటలకు పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి పెంటపాటి శ్రీనివాస్ వర్మ పర్యవేక్షణ చేశారు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## నవ భూమి పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు

### సింగవరంలో తాగునీరు కష్టాలు అనే కథనంపై కదిలిన జిల్లా యంత్రాంగం







**దెందులూరు జులై 22 నవభూమి** దెందులూరు మండలం కొత్తగూడెం శివారు సింగవరం గ్రామంలో త్రాగునీటి కష్టాలు త్రాగునీరు ఎర్రగా బురదలుగా వస్తున్నాయని ప్రజా సమస్యల మీద త్రాగునీటి మీద నిరంతరం నిబద్ధత నిజాయితీతో పని చేస్తున్న అత్యంత ప్రజాదరణ పెరుగుతున్న నవభూమి పత్రికలో గ్రామస్తులు కష్టాలను కళ్ళకు కట్టినట్లు కథనం రావడంతో జిల్లా మరియు దెందులూరు మండలం ఆర్ డబ్ల్యూ ఎస్ త్రాగునీటి సరఫరా విభాగం అధికారులు స్పందించారు. వెంటనే సింగవరంలోని ఫిల్టర్ బెడ్లలోని ఇసుకను మార్పిడి చేయడంతో పాటు మరమ్మత్తులు నిర్వహించారు. దీంతోపాటు గుండుగోలను సురక్షిత త్రాగునీటి పథకం ద్వారా మంచినీటిని సింగవరం గ్రామస్తులకు ఇరిగేషన్ ఎస్సి జి త్రినాథ్ బాబు, ఇరిగేషన్ డి ఈ డి రామారావు, మండల ఏ ఈ చింతమనేని వర్మ, సీతంపేట సహకార సంఘం బ్యాంక్ మాజీ అధ్యక్షులు పర్వతనేని రామకృష్ణ దగ్గరుండి పనులు చేయించారు. దీంతో సింగవరం గ్రామస్తులకు సురక్షితమైన త్రాగునీరు రావడంతో నవభూమి పత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

## పోతునూరు అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్లు బహుకరించిన టిడిపి నాయకులు

**దెందులూరు జులై 22 నవభూమి :** అంగన్వాడి కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నూతన కూటమి ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్యతో పాటు ఆంగ్ల బోధన సైతం చేస్తుందని పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు రైతు సంఘం అధ్యక్షులు గండి రాజా అన్నారు. మంగళవారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలోని కొత్తూరు లో అంగన్వాడీ కోడ్ నెంబర్ 150 సెంటర్లో అంగన్వాడీ టీచర్ కొల్లా సత్యవతి కి అంగన్వాడీ కేంద్రానికి రెండు ఫ్యాన్లను పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు రైతు సంఘం అధ్యక్షులు గండి రాజాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సహాయకురాలు కుమారి,రామిరెడ్డి రాంబాబు సిబ్బంది ఉన్నారు



# చంద్రబాబు ఏ ఎండకు ఆ గొడుగు పట్టేరకం

- నిరుద్యోగులకు 3 వేలు నిరుద్యోగ భృతి అందలేదు
- జగన్ హయాంలో నవరత్నాలతో పాటు అనేక పథకాలు అందించాం
- అనంతపురం జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి







**అనంతపురం జూలై 22 : నవభూమి బ్యూరో** గుంతకల్లు నియోజకవర్గంలోని పామిడిలో వైసీపీ సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ%-%మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు.ఏడాదిగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వైసిపి నాయకులు ఎండగట్టారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారు. ఏడాది గడిచినా హామీలను అమలు చేయలేదు.చంద్రబాబు ఏ ఎండకు ఆ గొడుగు పట్టేరకం. ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట.చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రజలు మోసపోతూనే ఉన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది కాలంలో ఒక్క హామీని అమలు చేయలేదు. సంవత్సర కాలంలో ఈ ప్రభుత్వం ప్రజలకు రూ.81 వేల కోట్లు బాకీ పడింది. ప్రజల పక్షాన వైసీపీ పోరాటం చేయడం వల్ల తల్లికి వందనం పథకాన్ని అరకొరగా అందించారు. ఇంకా లక్షలాది మందికి పథకం అందలేదు. 2024%-%25 సంవత్సరంలో తల్లికి వందనంను చంద్రబాబు ఎగ్గొట్టారు.రైతుకు ఆర్థిక సాయం అందించాలని కోరితే 'మోదీ ఇస్తేనే' నేను ఇస్తానని చంద్రబాబు అంటున్నాడు.నిరుద్యోగులకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందలేదు. 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఇవ్వలేదు.భవిష్యత్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తే రాజు.. వాళ్లు చెప్పిందే జరుగుతుంది. ఇది జగన్ మాట.ఎమ్మెల్యే ఎన్నికలకు ఇంకా నాలుగేళ్లు ఉన్నాయి. గతంలో ఎన్నికలకు ఏడాది ముందు మాత్రమే టీడీపీ నాయకులు బయటకు వచ్చారు. కానీ మనం ప్రజల తరపున ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చేశాం..రాజకీయ పార్టీ గానీ, రాజకీయ నాయకులు, కార్యకర్తలు గానీ అధికారం కోసం మాత్రమే కాదు.. సమాజ అభ్యున్నతి కోసం పని చేయాలి. అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా మనం ఉండాలి.వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఏటా రూ.17500 ఇచ్చాం. గత ఎన్నికల సమయంలో 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెప్పినా చంద్రబాబు ఇవ్వలేదు.చంద్రబాబు మోసాల వల్ల ఎంత నష్టం జరిగిందో ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలి..గ్రామ స్థాయిలోని ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రజాప్రతినిధులు 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమంలో పాల్గొనాలి. క్యూ ఆర్ కోడ్‌తో ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి..ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం రూ.1.81 లక్షల కోట్లు అప్పు చేసింది. ఆ డబ్బులు ఎక్కడకు వెళ్లాయి?.గతంలో వైఎస్ జగన్ నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించారు. ప్రతి పైసా ప్రజలకు పారదర్శకంగా చేరింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రకృతి సహకరించడం లేదు. వర్షాలు కురవడం లేదు..కూటమి ప్రభుత్వం రైతులతో చెలగాటం ఆడుతోంది. గత ఏడాదికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వలేదు.పంటల బీమా ప్రీమియం 60 శాతం మంది రైతులు కట్టలేదు. జగన్ హయాంలో ప్రభుత్వమే ఉచిత బీమా అందించింది.ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైఎస్ హయాంలో 18 లక్షల ఎకరాల్లో పంటలు సాగు అయ్యేవి. ఆ తర్వాత క్రమంగా 13 లక్షల ఎకరాలకు తగ్గింది. కానీ ఇప్పుడు 48 వేల ఎకరాల్లో మాత్రమే విత్తనం వేశారు. పరిస్థితి దారుణంగా ఉన్నా మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు ఇసుక, మట్టి, మద్యం అమ్ముకుందాం అనే రీతిలో ఉన్నారు. గత ఎన్నికల్లో 10 కోట్లు పెట్టాను? రూ.20 కోట్లు పెట్టాను అంటూ విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారంలి.ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ప్రత్యేక రాజ్యాంగాన్ని నడుపుతున్నారు. అధికారులను చెప్పుచేతుల్లో పెట్టుకుంటున్నారు. ప్రశ్నిస్తే రైలు పట్టాలపై పడుకోబెడతానని బెదిరిస్తున్న పరిస్థితి ఇక్కడుంది.ప్రజల కోసం ఎంతవరకైనా పోరాడదాం. మనలో అభిప్రాయ భేదాలు ఉంటే పక్కన పెట్టండి. గత ఎన్నికల్లో మన ఓడిపోయామంటే అందులో మన తప్పులూ ఉన్నాయి. మళ్లీ అలాంటివి పునరావృతం కాకూడదు. ఐకమత్యంతో వెళ్దాం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పుదాం.ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. ఇక ఆరు నెలలు మాత్రమే ఉంది. అందుకే వైసీపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలని టీడీపీ కుట్ర చేస్తోంది. వాటిని గట్టిగా ఎదుర్కొందాం. ఇప్పటికే జగన్ చుట్టూ ఉన్న అధికారులు, నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు. మాజీ మంత్రులను అరెస్ట్ చేస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నియంత పాలన సాగిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మనమంతా ఎదుర్కొందాం..కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా మేం ముందుంటాం. సోషల్ మీడియాలో అందరూ యాక్టివ్‌గా ఉండాలి. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు బహిర్గతం చేయాలి.

# అధికారులతో చింతమనేని సమీక్ష



**దెందులూరు జులై 22 నవభూమి :** దెందులూరు నియోజకవర్గం లో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) వార్షిక వృద్ధిరేటు 15% కన్నా ఎక్కువ ఉండేలా చేపట్టిన కార్యాచరణ అమలులో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ప్రత్యేక కృషి చేయాలని, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా 2047 నాటికి దెందులూరు నియోజకవర్గం స్థూల జాతీయోత్పత్తి రెండు న్నర లక్షల కోట్ల రూపాయలకు చేరడమే లక్ష్యంగా నిర్దేశించిన కార్యాచరణ సమర్థవంతంగా అమలు చేయాలని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సూచించారు.అదేవిధంగా దెందులూరు నియోజకవర్గంలోని గ్రామాల్లో జరుగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిష్కరించే అంశంలో వాటిని ఎప్పటికప్పుడు బడ్జెట్ ఆధారిత సమస్యలను మరియు ప్రజల వ్యక్తిగత, కుటుంబ, అనారోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు అంశాల వారీగా నమోదు చేసి ప్రాధాన్యత క్రమంలో సత్వరమే అవి పరిష్కారం అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధికారులకు సూచించారు దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పెదవేగి పెదపాడు మండలాలకు చెందిన పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల పెదపాడు మండలంలోని పెదపాడు గ్రామం, పెదవేగి మండలంలోని తాళ్ల గోకవరం , చక్రాయగూడెం , కే కన్నాపురం గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారానికి అధికారులు ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, మరియు ఇంకా చేపట్టవలసినటువంటి చర్యలు, ఆయా సమస్యల పరిష్కార స్థితిగతులను , వాటిని పరిష్కరించడానికి కావలసినటువంటి చర్యలపై దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, సత్వరమే సమస్యలను పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దెందులూరు నియోజకవర్గంను సమగ్ర అభివృద్ధి దిశలో ముందుకు నడిపించడంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా కృషి చేయాలని ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించుకుంటూ వెళ్లగలిగినప్పుడే నియోజకవర్గ అభివృద్ధిలో సైతం ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి భాగం అవుతారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, పెదపాడు మండల ఎమ్మార్వో కృష్ణ జ్యోతి, పెదవేగి మండల ఎమ్మార్వో భ్రమరాంబ, పెదవేగి మండలం టీడీపీ ,మండల పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, పెదపాడు మండల అధ్యక్షులు మరడా రవి, పెదవేగి సొసైటీ చైర్మన్ తాతా సత్యనారాయణ , రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావేటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రాంప్రసాద్ , కమ్మ శివరామకృష్ణ సహా పెదపాడు పెదవేగి మండలాలకు చెందిన ఎంపీడీవోలు సహా పలు ప్రభుత్వశాఖలఅధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జక్కంపూడి రాజా హౌస్ అరెస్టు

**రాజమహేంద్రవరం–నవభూమిబ్యూరో:** మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రాజమహేంద్రవరంలో ఏపీ పేపరుమిల్లు కార్మికులకు వేతన ఒప్పందం విషయంలో మంగళవారం నుంచి నిరవధిక దీక్ష చేస్తానని ఆయన ప్రకటించారు.ఈ మేరకు మంగళ వారం తెల్లవారుజామున 3 గంటల సమయ ంలో త్రీటౌన్ పోలీసులు కృష్ణసాయి కల్యాణ మండపానికి చేరుకుని జక్కంపూడి రాజాను అదుపులోకి తీసుకుని దానవాయిపేటలోని ఆయన నివాసానికి తీసుకెళ్లి హౌస్ అరెస్టు చేశారు.మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ,మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, కౌడా మాజీ చైర్మన్ రాజిరెడ్డి, కర్రి పాపారాయుడు తదితరులు రాజా నివాసానికి చేరుకుని మద్దతుగా నిలిచారు.అనంతరం రాజా విలేకరులతో మాటాడుతూ పేపరుమిల్లు కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్మికులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయలేదన్నారు.రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు.

**గత ఐదేళ్లూ ఏమయ్యారు : టీడీపీ**

గడచిన ఐదేళ్లలో పేపరుమిల్లు కార్మికులకు వైసీపీ ప్రజాప్రతినిధులు ఎందుకు న్యాయం చేయలేకపోయారని టీడీపీ నేతలు యిన్నమూరి దీపు, నక్కా దేవి వరప్రసాద్ ప్రశ్నించారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పుడు పేపరు మిల్లు కార్మికుల కోసం దీక్షలు చేస్తామంటున్న వైసీపీ నాయకులు స్థానిక మా ర్గాని ఎస్టేట్ వద్ద చేస్తే బాగుంటుం దన్నారు. ఎందుకంటే మిల్లు కార్మికులకు న్యాయం చేయకుండా పరంపర పేరుతో దోపిడీ చేసిన సొమ్ము భరత్ చేత కక్కించాలన్నారు. త్వరలో మిల్లు కార్మికులకు మంచి అగ్రి మెంట్ చేసేందుకు ఎమ్మెల్యే వాసు ,ఎంపీ పురందేశ్వరి, మంత్రి దుర్గేష్ కృషి చేస్తుంటే ఇప్పుడు రాజకీయం చేయాలనుకోవడం తగదన్నారు.సమావేశంలో నాయకులు ఆ దారి లక్ష్మినారాయణ, చింతపల్లి నాని, కందికొండ అనంత్, జయరామ్ పాల్గొన్నారు.



## దెందులూరు ఎమ్మెల్యేకు దోసపాడు గ్రామస్తులు ఘనస్వాగతం





**దెందులూరు జులై 22 నవభూమి:** సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్కు దోసపాడు గ్రామస్తులు భారీ ఎత్తున పూలతో స్వాగతం పలికారు. దోసపాడు గ్రామ సర్పంచ్ గోరింక యేసుమణి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోరింక ఏసోబు, గోదావరి డిసి వైస్ చైర్మన్ అత్తులూరి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మేడూరి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ యువ నేత బొల్లె రాము, గ్రామ మాజీ సర్పంచ్ నెరసు గంగరాజు, గ్రామ పార్టీ ఆధ్వర్యంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు భారీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ నూతన టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు తెలియపరుస్తూ దోసపాడు గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అత్తులూరి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కొప్పర్తి రామకృష్ణ, పార్టీ కార్యదర్శి దాకారపు ప్రసాద్, పార్టీ కోశాధికారి చమ్మలమూడి రాజారత్నం, బూత్ కన్వీనర్లు బొంతు శేఖర్ ,కళ్లెం ప్రసాద్, పార్టీ నాయకులు నెరసి సూరిబాబు దారం గంగాధరరావు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని మార్గదర్శకులుగా మారుదాం

### టిడిపి ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు





**ఒంగోలు నవభూమి బ్యూరో జూలై 22:** యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో జీరో పావర్టీ - %పీ%4 విధానంపై అవగాహన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... జీరో పావర్టీ - పీ4' విధానం అనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిచే ఆంధ్రప్రదేశ్‌లో 2047 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా రూపొందించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమని, స్వర్ణాంధ్ర-2047 దీర్ఘకాలిక లక్ష్యంలో భాగంగా, పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్ (పి 4) మోడల్ ద్వారా అమలు చేయబడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పేద వర్గాల ప్రాంతాలను తనకు నివేదిక ఇస్తే వాటిని దత్తత తీసుకుని వారి జీవన ప్రమాణాల అభివృద్ధికి సహకరిస్తానని అధికారులకు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ, రాజకీయ, వివిధ వర్గాల పెద్దలు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని మార్గదర్శకులుగా మారాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో 5 మండలాల అధికారులు, ప్రత్యేక అధికారి, కూటమి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోపన్నపాలెంలో సుపరిపాలనపై తొలి అడుగు మిల్లు బాబు ఇంటింటి ప్రచారం

**దెందులూరు జులై 22 నవభూమి :** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సహాయ సహకారాలతో దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం తో పాటు గోపన్నపాలెం గ్రామ అభివృద్ధికి గతంలో ఏ పార్టీ చేయని విధంగా తమ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గోపన్న పాలెం గ్రామం మాజీ సర్పంచ్ మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. మంగళవారం దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీ పరిధిలోని కొత్తపల్లిలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు చింతా సుబ్బారావు,యూనిట్ ఇంచార్జ్ మారగాని సత్యనారాయణ, టిడిపి యువ నేత ఏనుగు కేబుల్ శీను, తెలుగు యువత నాయకుడు బోర్రా చందు, మాజీ ఎంపిటిసి భవాని ప్రసాద్ , సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము, బజారు గణేషు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నూతన ప్రభుత్వ ఏర్పడిన తర్వాత గోపన పాలెం గ్రామానికి చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి మండల టిడిపి అధ్యక్షుడు



నవభూమి
www.navabhoomi.in
6 విజయవాడ
బుధవారం
23 జులై,2025

# వేల కోట్ల భూములు.. ఖరీదైన విల్లాలు.. వెలుగులోకి మాజీ మంత్రి అనిల్



**నెల్లూరు–నవభూమి:** క్వార్ట్జ్ కుంభకోణం కేసు విచారణలో వైసీపీ ముఖ్య నేతల భాగోతాలు బయటకొస్తున్నాయి. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ భారీ అక్రమాలు బయటపడ్డాయి. మాజీ మంత్రులు అనిల్ కుమార్, కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.

క్వార్ట్జ్ కుంభకోణం కేసు విచారణలో వైసీపీ ముఖ్య నేతల భాగోతాలు బయటకొస్తున్నాయి. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ భారీ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ మంత్రులు అనిల్ కుమార్, కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో క్వార్ట్జ్ కుంభకోణంలో కీలక వ్యవహారాలని శ్రీకాంత్‌రెడ్డి చెప్పినట్లు సమాచారం. గూడూరు, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో అనిల్ కుమార్ బ్యాచ్ వేల కోట్ల రూపాయల్లో మామూళ్ల వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అనుమతులు లేకపోయిన టన్ను క్వార్ట్జ్‌కి రూ.7 వేల నుంచి రూ.10వేలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇలా సంపాదించిన అక్రమ సొమ్ముతో మాజీ మంత్రి అనిల్ కుమార్ భాగస్వామ్యంతో పలుచోట్ల స్థిరాస్థి వ్యాపారాలు నిర్వహించాడు శ్రీకాంత్ రెడ్డి. క్వార్ట్జ్ అక్రమ సొమ్ముతో భారీగా భూములు కొనుగోలు చేసి వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. గూడూరు, చెన్నూరు రోడ్డులో వంద ఎకరాల భూమిలో గ్రీన్ మెడోస్ పేరుతో రియల్ వెంచర్ ఏర్పాటు చేశారు. అలాగే నాయుడుపేట హైవే వెంట 50 ఎకరాల్లో స్వర్ణముఖి స్మార్ట్ సిటీ పేరుతో రియల్ వెంచర్‌కి తెరదీశారు. హైదరాబాద్‌లోని మణికొండ అల్కాపురి వద్ద హెవెన్లీ హోమ్స్ పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. అలాగే తుర్కయాంజల్ వద్ద గ్రీన్ మెడోస్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్స్ పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు పోలీసుల విచారణలో తేలింది.

## ముగతి సర్పంచ్‌ను పరామర్శించిన టిడిపి నేతలు



**ఎమ్మిగనూరు, జులై 22 (నవభూమి):** నందవరం మండలం, ముగతి గ్రామ సర్పంచ్ విరుపాక్షి రెడ్డి, సతీమణి గత వారం రోజుల క్రితం మరణించిన విషయం అందరికి తెలిసిందే మంగళవారం నందవరం మండలం టిడిపి నాయకులు, ఎమ్మిగనూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కె పార్థసారథి రెడ్డి, ముగతి గ్రామ టిడిపి నాయకులు వీరారెడ్డి, ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, సోమల గూడూరు కమలనాభరెడ్డి లు ముగతి గ్రామానికి వెళ్లి సర్పంచ్ విరుపాక్షి రెడ్డిని పరామర్శించారు. భార్య మరణానికి గల కారణాలను తెలుసుకొన్నారు. మనోధైర్యంగా ఉంటూ ప్రజా సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. గొల్ల ఆనందమ్మ మృతి పట్ల టిడిపి నాయకులు విచారం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## గ్రంథాలయ సీనియర్ అసిస్టెంట్ శివశంకర్ ప్రసాద్ మృతి

### నివాళులర్పించిన సంస్థ కార్యదర్శి రమా, గ్రంథాలయ ఉద్యోగులు





**అనంతపురం జులై 22 నవభూమి** అనేక సంవత్సరాలు గా అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ శివ శంకర ప్రసాద్ మంగళవారం తెల్లవారుఝామున అనంతపురం లో ప్రైవేట్ ఆసు పత్రి నందు చికిత్స పొందుతూ మరణించారు. వీరి మృతి పట్ల గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులందరు ఆయన పార్తివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం లొ సంతాప సభను ఏర్పాటు చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా మాట్లాడుతూ శివశంకర్ ప్రసాద్ వృత్తి పట్ల అంకితభావం తో పనిచేసేవాడని అయన సేవలను కొనియాడారు. డిప్యూటీ లైబ్రరియన్ పి. కమ్మన్న మాట్లాడుతూ శివశంకర్ ప్రసాద్ కేవలం ఉద్యోగిగానే కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం నందు అనేక సంవత్సరా లు రాష్ట్ర నాయకునిగా ఉండి విశేష సేవలు అందించడానికి కొనియాడారు. గ్రంథాలయ సంస్థ అధికారులు వై ప్రతాప్ రెడ్డి, రవికుమార్ నాయుడు, హెచ్ రామాంజినేయులు, హెచ్ శ్రీనివాసులు మొదలగు వారు శివ శంకర్ ప్రసాద్ యొక్క సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు గోవిందు, విజయభాస్కర్, శ్రీపతి,రామాంజినమ్మ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సత్కరించిన సహకార సంఘం చైర్మన్లు



**మాడుగుల జులై 23 నవభూమి :** మండలం లోని కొత్తగా సహకార సంఘం చైర్మన్లు గా నియమించబడిన వారందరూ మంగళవారం నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆయన స్వగ్రామమైన వెన్నెల పాలెం లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి , వేంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సహకార సంఘం అధ్యక్షులు ఉండూరు దేవుడు, నందారపు సన్యాసిరావు, పతివాడ వరహాల నాయుడు, పిల్లా నాయుడు,తలారి రమేష్,పడాల చాణక్య, కొట్నాల త్రినాథ్,శరగడం ఆది బాబు, సొసైటీల సెక్రటరీలు టి. సత్యనారాయణ, పి.రమేష్, బి లక్ష్మణరావు ఎన్.వి. రమణ, బి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం సుపరిపాలన కార్యక్రమాన్ని పూర్తి చేసిన వారిని అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం జులై 22 నవభూమి** అనంతపురం నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని 100% పూర్తిచేసిన నాయకులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. నియోజకవర్గ పరిధిలోని 36 మంది బూత్ ఇంచార్జ్ లు సుపరిపాలన కార్యక్రమాన్ని వందకు వంద శాతం పూర్తి చేసారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని వందశాతం పూర్తిచేసిన 36 మంది బూత్ ఇంచార్జ్ లను, ఆ పరిధిలోని టిడిపి నాయకులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. మరో 10 రోజులు గడువు ఉన్న నేపథ్యంలో మిగిలిన బూత్ ఇంచార్జ్ లు, పార్టీ నాయకులంతా సుపరిపాలన కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని వందశాతం పూర్తి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.


### ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు

# చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా అండ ఉన్నారు

◆ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం జులై 22 నవభూమి** అనారోగ్యం బాధపడుతూ వైద్య చికిత్సల కోసం ఆసుపత్రిలో వేలాది రూపాయలు ఖర్చు చేసుకొని ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలాంటి కుటుంబాలకు ఇంటి పెద్ద కొడుకులాగా అండగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా రూ.3,60,070 ల ముఖ్యమంత్రి సహాయ ఆర్థిక చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలోని బుక్కపట్నం మండలం చెందిన చిన్న కృష్ణమ్మ కు రూ.40 ,437, కృష్ణాపురానికి చెందిన అలివేలమ్మకు రూ.62,366 లు ,పుట్టపర్తి మండలం పైపల్లి కి చెందిన రామచంద్ర కు రూ,1,34,648 , కొత్తచెరువు మండలం నారాయణపురం చెందిన కుంటిమద్ది లోకేష్ కు రూ.1,02619 లు, పుట్టపర్తి చెందిన మహమ్మద్ కు రూ.20,000 ల ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మా కుటుంబాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి విన్నపం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డబ్బులు ఇచ్చి ఆదుకున్నందుకు జీవితాంతం రుణపడి ఉంటామని చిన్న కృష్ణమ్మ, అలివేలమ్మ ,రామచంద్ర ,లోకేష్ , మహమ్మద్ లు పేర్కొన్నారు. అలాగే మాకు ఆర్థిక సహాయం సకాలంలో మంజూరు చేసినందుకు ఈ





సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ,ముఖ్యమంత్రి చంద్రబాబు కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

### సత్య సాయి బాబా 100వ జయంతి వేడుకలను

# అత్యంత ఘనంగా నిర్వహిద్దాం

◆ సత్య సాయి జయంతుత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు

◆ ప్రపంచ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పుట్టపర్తి ఖ్యాతిని చాటి చెబుదాం





**అనంతపురం జులై 22 నవభూమి** పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100వ జయంతోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిద్దామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికార యంత్రాంగానికి సూచించారు. సత్య సాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో కలెక్టర్ టిఎస్ చేతన్ అధ్యక్షతన పర్యాటక డెవలప్మెంట్ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ తో జిల్లా అధికారులతో సత్య సాయి బాబా 100వ జయంతి సందర్భంగా ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. సత్యసాయి 100వ జయంతి ఉత్సవాల సందర్భంగా బాబా వేడుకలను కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించాలని వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించాలని తన విన్నపం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా తన విన్నపం మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కేవలం 2 మసాల్లోనే సత్యసాయిబాబా 100 వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సత్య సాయి బాబా నడయాడిన పుట్టపర్తికి పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అధికారులకు జిల్లా ప్రజలకు సూచించారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన పుట్టపర్తి సత్య సాయిబాబా సేవలను యావత్ ప్రపంచానికి చాటి చెప్పేలా ఈ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. ఈమధ్య కొత్తచెరువు పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి సత్య సాయిబాబా మహాసమాధిని కూడా దర్శించుకున్నారని అలాగే సత్యసాయిబాబా 100 వ జయంతి ఉత్సవాలపై స్థానిక ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ జిల్లా యంత్రాంగంతో ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చించారని తెలిపారు. నవంబర్ మాసంలో 25 రోజులు పాటు జరిగే సత్య సాయిబాబా 100వ జయంతోత్సవ వేడుకలపై రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో ఈ వేడుకల ఏర్పాట్ల కోసం ఓ కమిటీని వేస్తామని ముఖ్యమంత్రి హామీ మీదకు ఈరోజు టూరిజం డెవలప్మెంట్ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ పుట్టపర్తికి విచ్చేసి అభివృద్ధి పనులపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే ముఖ్యమంత్రి గారికి ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి కాకుండా యావత్ ప్రపంచ నలుమూలల నుంచి సుమారు పది లక్షల మందికిపైగా భక్తులు ఇచ్చేస్తారని అందుకు తగ్గట్టుగా మౌలిక వసతులు ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పుట్టపర్తి సత్యసాయిబాబా 100 వ జయంతి వేడుకలు సందర్భంగా చిత్రావతి నది పరివాహక ప్రాంతాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని అదేవిధంగా ప్రధాన రహదారులు లింకు రోడ్లు అందంగా తీర్చిదిద్ది సుందర పుట్టపర్తిగా మార్చాలని కోరారు. పుట్టపర్తికి విచ్చేసే జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర రహదారులు మరియు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే లింకు రోడ్లు పుట్టపర్తిలో ఉన్న రహదారులను అందంగా ముస్తాబు చేసేందుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా సత్యసాయి బాబా చిత్రపటాలను మరియు ప్రధాన రోడ్లు కూడలి ప్రాంతాల్లో వీధిలైట్లు ,విద్యుత్ ,త్రాగునీరు ,మరుగుదొడ్లు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి చదివించే విధంగా జిల్లా యంత్రాంగం చొరవ ప్రత్యేకంగా విన్నవించారు. పుట్టపర్తిలో శిల్పారామం అభివృద్ధి, థీమ్ పార్క్, శిల్పారామం , చిత్రావతి పరివాహక ప్రాంతం వద్ద స్నానపు ఘాట్స్ , కియా కార్ల కంపెనీ, జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ సంస్థ సహకారంతో పుడా పార్కుల అభివృద్ధి సి ఎస్ ఆర్ నిధులు ఇచ్చిన ఆ కంపెనీ ప్రతినిధులకు ప్రభుత్వం తరఫున పుట్టపర్తి ప్రజల తరపున రాజమండ్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పుట్టపర్తి సత్యసాయిబాబా 100 వ జయంతోత్సవాలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విన్నపం మేరకు కూటమి ప్రభుత్వం రూ.105 కోట్ల రూపాయల మంజూరుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని టూరిజం డెవలప్మెంట్ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి హామీ ఇచ్చారు. సత్య సాయి జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లపై ముఖ్య కార్యదర్శి సంతృప్తిని వ్యక్తం చేసి త్వరలో విజయవాడలో సంబంధిత మంత్రులు సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి బాబా జయంతి వేడుకల సందర్భంగా ఏర్పాట్లకు సంబంధించిన నిధుల మంజూరుకు తగిన ప్రతిపాదనలు తయారు చేసే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మరో మూడు మాసాల్లో బాబా వేడుకల ఏర్పాట్లు జరగనున్నాయని అప్పటిలోగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పనులు వేగవంతం చేసే విధంగా తరచూ సమావేశాలు నిర్వహించి అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి టూరిజం డెవలప్మెంట్ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ సూచించారు. బాబా వేడుకల ఏర్పాట్ల సందర్భంగా జిల్లా అధికారులు గుర్తించిన ప్రాంతాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,జిల్లా ఎస్పీ రత్నా,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సత్య సాయి ట్రస్ట్ సభ్యులు చలం జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి ఏర్పాట్లపై తీసుకోవలసిన చర్యలను జిల్లా అధికారులకు వారు సూచించారు. సత్యసాయి ట్రస్ట్ సహకారంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో బాబా 100 వ జయంతి వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామని టూరిజం డెవలప్మెంట్ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాస్తా టూరిజం డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, సత్య సాయి జిల్లా విద్యుత్ ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ డి ఎం హెచ్ ఓ, పంచాయతీ రాజ్ , ఆర్ అండ్ బి, ట్రాన్స్పోర్ట్ అగ్నిమాపక శాఖ , ఆర్టీసీ ,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

◆ 22వ బూత్ పరిధిలో సుపరిపానలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎరిక్షన్ బాబు

**ఒంగోలు నవభూమి బ్యూరో జులై 22** యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 22వ బూత్ ఇంచార్జ్ దొంతా వెంకట్రావు గౌడ్ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్–చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ఏడాది పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు... కార్యక్రమంలో ఏ యం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు , క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, మండల



## సత్యనారాయణపురంలో చింతమనేని సుపరిపాలనపై తొలి అడుగు

### సత్యనారాయణపురంలో భారీ ఎత్తున చింతమనేనికి స్వాగతం పలికిన గ్రామస్తులు



**దెందులూరు, జులై 22 నవభూమి. :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీను అమలు చేసి తీరతామని వైసిపి ఎన్ని ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం దెందులూరు మండలం సత్యనారాయణపురం గ్రామంలో సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమం భాగంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్థానిక టిడిపి నాయకులు కలపాల చంద్రశేఖర్ బుజ్జి దెందులూరు సొసైటి సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి నాయకులు కార్యకర్తలతో కలిసి చింతమనేని కి స్వాగతం పలికారు. సత్యనారాయణపురంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో చింతమనేని ప్రభాకర్ ఇంటింటికి తిరిగి నూతన ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాలు పనులను వివరిస్తూ పర్యటించారు. పంచాయతీలో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షలాది రూపాయలతో సిమెంట్ రోడ్లను నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పోతునూరు పంచాయతీకి పెద్ద ఎత్తున నిధులు అందించిన దెందులూరు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ చింతమనేని ప్రభాకర్ ని కలపాల శ్రీహరి, చంద్రశేఖర్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్, ఇప్పిలి వెంకటేశ్వరరావు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ ఆస్తుల భౌతిక ధృవీకరణ పూర్తి చేసి రికార్డులు సిద్ధంగా పెట్టుకోవాలి

### డిఆర్ఓ ఏ.మాలోల





**అనంతపురం, జులై 22 నవభూమి** జిల్లాలో అగ్రిగోల్డ్ ఆస్తుల యొక్క భౌతిక ధృవీకరణ పూర్తి చేసి రికార్డులు సిద్ధంగా పెట్టుకోవాలని డిఆర్ఓ ఏ.మాలోల సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అగ్రిగోల్డ్ ఆస్తులపై సంబంధిత కమిటీ మెంబర్లతో డిఆర్ఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ ప్రయివేట్ లిమిటెడ్ డిపాజిట్స్ కు సంబంధించిన ఆస్తుల అటాచ్మెంట్ పై జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులకు సంబంధించి భౌతిక ధృవీకరణ పూర్తిచేసుకుని రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలని, సబ్ రిజిస్టర్ విలువ, మార్కెట్ విలువ గుర్తింపు చేయాలని, అగ్రిగోల్డ్ ఆస్తుల మ్యుటేషన్ సంబంధించిన అంశాలపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం అగ్రిగోల్డ్ భూముల పరిస్థితి ఏంటి, ఆక్రమణలు, కోర్టు కేసులు, తదితర అంశాలకు సంబంధించి పరిశీలన చేయాలన్నారు. సంబంధిత కమిటీ మెంబర్లతో వాట్సాప్ గ్రూప్ తయారు చేయాలన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, సంబంధిత తహసీల్దార్ లు, సబ్ రిజిస్ట్రార్లు అన్ని వివరాలను సిద్ధంగా పెట్టుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, కర్నూల్ సిఐడి ఇన్స్పెక్టర్ ప్రీతం రెడ్డి, సిఐడి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోక్, సిఐడి ఎస్ఐ శివకుమార్ నాయక్, జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసులు, డిపిఆర్ఓ బాలకొండయ్య, ఐటీ ఆఫీసర్ రవి, ఎన్ఐసి డిఐవో రవిశంకర్, తహసిల్దార్లు సోమశేఖర్, శేషారెడ్డి, సుమతి, శ్రీనివాసులు, అగ్రిగోల్డ్ ప్రతినిధి ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసు ఛేదించిన పోలీసులు

### చోరీ నిందితుడు అరెస్ట్..బంగారం స్వాధీనం

**మాడుగుల జులై 23 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో ఈ నెల 14 న రెండు చోరి కేసుల్లో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి మంగళవారం తెలిపారు. కేసుకు సంబంధించి నిందితుడు గ్రామానికి చెందిన బెజవాడ రాము గా గుర్తించి, మంగళవారం ఘాటి రోడ్డు వద్ద అరెస్ట్ చేసినట్లు ఆమె చెప్పారు. అతని నుంచి 22.5 తులాల బంగారం,900 గ్రాముల వెండి వస్తువులు స్వాదీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. నగదును తన అవసరాలకు ఖర్చు చేసినట్లు ఆమె తెలిపారు.



నవభూమి

www.navabhoomi.in

7 విజయవాడ

బుధవారం

23, జులై, 2025


# అక్రమ కేసులు పెట్టడం తప్ప ప్రజా సంక్షేమం ఎక్కడ?

**మామిడికుదురు. జూలై21. నవభూమి:** అక్రమ కేసులు వేధింపులు తప్ప రాష్ట్రంలో అభివృద్ధి ప్రజా సంక్షేమం ఎక్కడ అని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి ప్రశ్నించారు బాబు షూరిటీ మోసం గ్యారంటీ మండల అధ్యక్షులు కొమ్ముల రాము పరిశీలకులు తోరం భాస్కరరావు ల పర్యవేక్షణలో . పూశర్లపూడి లంక లూటుకుర్రు మాకనపాలెం ఆదుర్రు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల నో ఈ విధంగా ఎగ్గొట్టారో ప్రజలకు ఎలా ఎగనామం పెట్టారో. ఇంటింటికి రేషన్ వచ్చి ఇచ్చేవారు ఇప్పుడు. అది రద్దుచేసి దానితో దివ్యాంగులు వృద్దులు ఎన్ని ఇబ్బందులు ఈ ప్రభుత్వం సృష్టించిందని అన్నారు? కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమా లేక చెడ్డ ప్రభుత్వమా అని ప్రజలను స్వయంగా ప్రశ్నించారు ఆయా గ్రామాల్లో నిర్వహించిన రచ్చబండలో వారు మాట్లాడారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి నాయకులు వైఎస్ఆర్సిపి పరిశీలకులు తోరం భాస్కరరావు మండల అధ్యక్షులు కొమ్ముల రాము సీనియర్ యువ నాయకుడు జక్కంపూడి వాసు తులా గోపాలకృష్ణ ఎంపీటీసీనెల్లి దుర్గాప్రసాద్ అడబాల చక్రపాణి గడ్డం కృష్ణమూర్తి కుసుమ శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు



# పశువుల బంధకు విద్యుత్ వెలుగులు ఆనందంలో గిరిజనులు



**మాడుగుల జులై 23 నవభూమి :** మండలం లోని అవురువాడ పంచాయితీ పశువుల బంధ గ్రామానికి సోమవారం రాత్రి విద్యుత్ వెలుగులు వచ్చాయి.ఈ గ్రామానికి రోడ్డు మార్గం లేకపోవడం తో గ్రామం లోని కొన్ని కుటుంబాలు వలస వెళ్ళగా,10 కుటుంబాలు మాత్రమే గ్రామం లో నివాసం ఉంటున్నాయి.ఇటీవల జరిగిన జడ్పీటీసీ సమావేశం లో గిరిజన సంఘం ఆధ్వర్యం లో కాగడాలతో ఆందోళన చేపట్టారు.ఈ ఆందోళన చేపట్టడం ద్వారా 23 లక్షల రూపాయల తో ఈ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించారు.తమ గ్రామానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లకు గ్రామానికి విద్యుత్ వెలుగులు రావడం తో తమ ఆనందాన్ని గిరిజనులు దింసా ఆడుతూ పండగ చేసుకున్నారు.

# రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌లో ఏర్పాట్లను పూర్తి చేయాలి



**అనంతపురం, జులై 22 నవభూమి** జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ అతి త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని విధాలా ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ డైరెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ తో కలిసి అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు జరిగిన పనుల గురించి సమీక్షించారు.రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను త్వరలో ప్రారంభించడంజరుగుతుందనితెలిపారు.దీనికై అవసరమైన మేరకు అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బిల్డింగ్ సెంటర్ పరిసరాలను ను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏవైనా పెండింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు సెంటర్ లో ఇప్పటివరకు జరిగిన పనుల నాణ్యతను పరిశీలించారు. అలాగే విద్యార్థుల తరగతి గదులు, కాన్ఫరెన్స్ హాల్, ఇతర గదులనుపరిశీలించారు. సెంటర్ లో అవసరమైన మేరకుమౌలికసదుపాయాలతో పాటు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను ఏర్పాటు చేయాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే బోర్డు సమావేశం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, టాస్క్ ఫోర్స్ బృందంతో ఎం ఎస్ ఎం ఈ సమావేశం నిర్వహణ ను జిల్లా పరిశ్రమల శాఖ, గ్రామ వార్డు సచివాలయ సమన్వయకర్త తదితర అధికారులతో సమన్వయం చేసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఓ.ఎస్. డి .దీప్తి, ఆర్.అండ్.బి. ఎస్.ఈ మురళీకృష్ణ, డిఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఉద్యాన శాఖ డిడి ఉమాదేవి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, హార్టికల్చర్ అధికారి రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.


# సొసైటీ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు కలిసిన నాయకులు



**ఉప్పలగుప్తం (నవభూమి)**ఉప్పలగుప్తం సొసైటీ అధ్యక్షులు చిక్కం ఉమేష్ ను మంగళవారం తన కార్యాలయంలో మర్యాదపురంగా కలిసిన కాపు నాయకులు బసవ చిన్నబాబు. రవణం మధు, పేయ్యల దుర్గారావు, సెక్రెటరీ ఆకుల సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన కోసిగి పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

**కోసిగి.జులై22 (నవభూమి)** కోసిగి మేజర్ పంచాయతి కార్యదర్శిగా పనిచేసి ఇటీవల డోన్ నియోజకవర్గం దొరపల్లి పంచాయతీ కి బదిలీపై వెళ్లిన తిరుమలేశ్వరెడ్డి ని కోసిగి సర్పంచ్ అయ్యమ్మ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘనంగా సన్మానించారు. కోసిగి పంచాయితీ లో దాదాపు 14 నెలలు పనిచేసిన తిరుమలేశ్వరెడ్డి కోసిగి గ్రామ పంచాయతి అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు సర్పంచ్ అయ్యమ్మ అన్నారు. అలాగే సీనియర్ నాయకులు మణిక్యరాజు, యువనాయకులు రాజేష్ ఇంచార్జి కార్య దర్శి చంద్రశేఖర్ తదితరులు తిరుమలేశ్వరెడ్డి సేవలను కొనియాడారు.ఆయన కోసిగి గ్రామ అభివృద్ధి కి ఎంతో కృషి చేశారన్నారు.అనంతరం శాలువాలతో కప్పి పులమాలలతో సన్మానించారు. ఇందులో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## పాడి పరిశ్రమల అభివృద్ధికి

# చర్యలు చేపడుతున్నాం:కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం. జూలై 22.(నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి, పాడి పశువుల సంతతి మెరుగు దలకు చర్యలు చేపడు తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. మంగళవారం స్థానికలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా పశుసంవర్ధక శాఖ, పశు వైద్యాధికారులతో సమా వేశం నిర్వహించి జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి పశువుల సంఖ్యను పెంచడానికి గల సాధ్య సాద్యాలపై పశువై ద్యా ధికారులతో అనుభవ పూర్వకమైన సూచనలను కోరుతూ ఆచరణ గల అవకాశాలపై చర్చించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ పశువుల పెంపకంపై2 ముందుగా దృష్టి సారిస్తూ స్థానికంగా ఉన్న పశువుల పోషకాహార స్థితులను మె రుగుపరుస్తూ పాల దిగుబ డిని పెంచాలని అందుకు అవసరమైన పశు దాన పైలట్ ప్రాజెక్టు లను రావులపాలెం, రామ3 చంద్రపురంలో ఏర్పాటుకు డ్వాక్రా సంఘాల సమన్వ యంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పశువుల దానా యూనిట్ ప్రస్తుతం నడుస్తున్న కృష్ణాజిల్లా వీర వల్లి గ్రామానికి పశు వైద్యా ధికారుల బృందం వెళ్లి సందర్శించి యూనిట్ స్థాపనకై డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించాలని ఆదేశించారు. బేసిక్ మిష నరీ ముడి సరుకు లభ్యత, ముడిసరుకు రవాణా రైతులకు తక్కువ ధరకే అందుబాటు, జిల్లాలో ఉన్న పశువుల సంఖ్య, విక్రయా లు డిమాండ్ సప్లై లపై అధ్యయనం చేస్తూ యూని ట్ నెలకొల్పడానికి ముడి సరుకు జొన్నలు వేరు శనగ నువ్వుల కేకులు సప్ల మెంట్స్ వరి3 ఉత్పత్తులు వంటి అంశాలతో కూడిన నివేదికను కూడా రూపొం దించాలన్నారు. పాడి రైతులతో అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించి పశుదాన ఉత్పత్తుల తయారీ ధరలు సరఫరా వంటి అంశాలను వివరించాలన్నారు. పశు వైద్యాధికారులు సలహాలు ఇస్తూ పుట్టిన లేగ దూడ వయస్సు 18 నెలలు వచ్చిన సందర్భంలోనే ఎదకు వచ్చి పాడి పరిశ్రమకు ఎంతో ఉపయుక్తంగా ఉండే సునందిని కార్యక్రమం విధానాన్ని మరల పునరుద్ధ రిస్తే బాగుంటుందని, పశువుల దాన, మల్టీ విటమిన్, అజోలా గడ్డి, కాల్షియం, మినరల్స్, తదితర పశువుల పోషక వస్తువులను రేషన్ షాపులు మాదిరిగా రాయితీపై రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తే పాడి పరిశ్రమ అభివృద్ధికి అవకాశాలు ఉంటాయని మేలు జాతి పాడి పశువులు కొనుగో లుకు రాయితీలతో బ్యాంకు రుణాలను అందిస్తే పరిశ్రమ అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని వారు తెలిపా రు. నూతనంగా ప్రతిపా దించిన దాన యూనిట్ మూలంగా కూడా పాల దిగుబడిని పెంచేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్ర మంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్రావు. సహాయ సంచాలకులు ఉమా మహేశ్వర్ రెడ్డి పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## హెూమియోపతి వైద్య సేవలను

# వినియోగించుకోవాలి

- అన్నిరకాల రోగాలకు దీర్ఘకాలిక పరిష్కారానికి వైద్యం కలదని పిలుపు
- అల్లోపతి వైద్యులు సైతం హెూమియోపతి వైద్యాని సూచిస్తున్నారు
- అవగహన లేక కొన్ని అల్లోపతి మందులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- హెూమియోపతి వైద్యంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి





**గుడివాడ పట్టణం జులై 22 :** గుడివాడ హెూమియోపతి కళాశాల ప్రధానోపాధ్యాయులు డా రమాదేవి సూచనల మేరకు హెూమియోపతి వైద్యం అందరికి అందాలని కళాశాల విద్యార్థులు హెూమియోపతి వైద్యం విధానంపై మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దొరబాబు, విక్రమ్ మాట్లాడుతూ గురు రాజ్ గవర్నమెంట్ హెూమియోపతి మెడికల్ కాలేజ్ 1945లో స్థాపించబడిన కళాశాల భారత దేశం మొత్తం మీద ఇది రెండవ గవర్నమెంట్ హెూమియోపతి మెడికల్ కాలేజ్ మొదటిది కోల్కత్తాలో ఉన్నదని ఈ హాస్పిటల్ నందు విస్తారమైన వైద్య సేవలు అందించబడుచున్నవని, హెూమియోపతి వైద్య విధానం ఓ వ్యక్తి ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యం చేయబడుతుందని ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా హెూమియోపతి మెడిసిన్ ద్వారా వ్యాధులను తగ్గించవచ్చని అన్నారు. ఓపిడి సేవలు ఐపిడి సేవలు కూడా కలవు రక్త పరీక్షలు ఎక్స్రేలు గవర్నమెంట్ వారు ఉచితంగానే అందిస్తున్నరని తెలిపారు. ఈ హాస్పిటల్ నందు పేగు పూతకు రక్తలేమికి కీళ్లవాతంకి ఆస్ట్రో ఆర్థరైటిస్ కి మోకాళ్లు అనగా మోకాలు అరుగుదల మైగ్రేన్ సమస్యలు సంతానలేని సమస్యలు గర్భాశయంలో కనితుల సమస్యలు కిడ్నీ రాళ్ల సమస్యలు సమస్యలు విష జ్వరాలు మరియు సోరియాసిస్ డెర్మటైటిస్ దురదలు తామర గజ్జి దురదలు తామర బోల్లి సమస్యలు పేను కోట్టేయడం తెల్ల సోపు మచ్చలు ఇలా ఎన్నో సమస్యలకు చర్మవ్యాధులకు ఇక్కడ శాశ్వత పరిష్కారం ఉందని తెలిపారు. హెూమియోపతి మందుల ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండానే ట్రీట్మెంట్ జరుగుతుందని దీర్ఘకాలిక వ్యాధులకు కూడా ఇక్కడ ట్రీట్మెంట్ ఇస్తున్నారు. ఇక్కడ స్టేట్ గవర్నమెంట్ వారు మరియు సెంట్రల్ గవర్నమెంట్ వారిచే రీసెర్చ్ జరుగుచున్నవి. ఈ రీసెర్చ్ లో భాగంగా చాలా దీర్ఘకాలిక వ్యాధులకు వీరు మందులు కనుగొనడం కూడా జరిగింది. ఈ హాస్పిటల్ వారిచే పెరిఫెరల్ క్యాంప్స్ అనగా చుట్టుపక్కల ఉన్న పల్లెటూరులో కూడా చాలా క్యాంపులు జరుగుచున్నవి అందువలన దానిలో కూడా చాలామంది పేషెంట్లు ఈ హాస్పిటల్ ద్వారా లబ్ధి పొందుతున్నారు ఎన్నో సమస్యలు చిన్న పిల్లలకు నులిపురుగులు సమస్యల నుంచి రక్తలేమి గాని ఇటువంటి ఎన్నో సమస్యలకు ఇక్కడ చక్కటి ఔషధాలు దొరుకుతున్నవి. ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ పీజి డాక్టర్ గగన్ సందీప్ పీజీ డాక్టర్ అనూష పీజీ డాక్టర్ ధనుష్య పిజి డాక్టర్ కళ్యాణ్ పీజీ మరికొందరు విద్యార్థులు వైద్య విధాన అవగాహన సదస్సులు పాల్గొన్నారు..

# గుడివాడ ఆటోమొబైల్ రంగ ఖ్యాతిని మరింత పెంపొందిస్తాను: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- వేలాది మంది వాహనదారుల సమస్యలను...ఏపీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే
- ట్రాన్స్ పోర్ట్ వాహనదారుల ఏ.టి.ఎస్ సమస్య.. పరిష్కారానికి ఎమ్మెల్యే రాము కృషి
- ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపిన జేపీసీ నాయకులు



**గుడివాడ జులై 22:** దశాబ్దాల చరిత్ర కలిగిన గుడివాడ ఆటోమొబైల్ రంగ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ ఆటోమొబైల్ రంగా ఖ్యాతిని ఎట్టి పరిస్థితిలో తగ్గనివ్వనని ఆయన స్పష్టం చేశారు.విధానం వల్ల గుడివాడలోని వేలాది వాహనా దారులకు కలిగే ఇబ్బందులు మరియు నష్టాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.... జేఏసీ నాయకులతో కలిసి ఏపీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా దృష్టికి మంగళవారం సాయంత్రం తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులతో కలిసి విజయవాడలోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే రాము వినతి పత్రాన్ని కమిషనర్ కు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే రాముకు గుడివాడ ట్రాన్స్పోర్ట్ వాహన దారుల జేఏసీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడారు.... ఏ.టి.ఎస్ సెంటర్ ను జిల్లాకు ఒక మూలగా ఏర్పాటు చేయడం వల్ల కలిగే నష్టాలను కమిషనర్ కు వివరించామన్నారు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకున్న కమిషనర్ సిన్హా కానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. 60 ఏళ్లుగా గుడివాడ ఆర్టీవో కార్యాలయం వాహనదారులకు సేవలు అందిస్తుందని, ఉమ్మడి కృష్ణా జిల్లాలో విజయవాడ తర్వాత అంత పెద్ద ఆటోమొబైల్ రంగం గుడివాడలో ఉండడం విశేషం అని ఆయన అన్నారు.ప్రస్తుతం ఏటిఎస్ సెంటర్ ను జిల్లాకు ఒక మూలగ పెట్టడం వల్ల వేలాది మంది వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నట్లు ఆయన చెప్పారు. ఆటో , ట్రాక్టర్, టాక్సీ లాంటి వాహనాలు బ్రేక్ చేయించుకోవడానికి 90 కిలోమీటర్ల దూరం వెళ్లడం వల్ల కలుగుతున్న వ్యయ ప్రయాసలను అధికారులకు వివరించామన్నారు. తాను ఏ ఒక్కరికి వ్యతిరేకం కాదని, జిల్లాలోని అత్యధిక మంది వాహనదారులకు కలిగే ప్రయోజనాలకు ప్రాధాన్యత నిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము అన్నారు. అధికారులు కూడా స్పందించి జిల్లాలోని అత్యధిక మంది వాహనదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.చిన్న పెద్ద అనే వ్యత్యాసం లేకుండా వాహనదారుల సమస్యలను గుర్తించి స్పందించిన ఎమ్మెల్యే రాముకు గుడివాడ ట్రాన్స్ పోర్ట్ వాహనదారుల జేఏసీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. తాము ఎన్ని పోరాటాలు చేసిన, అనుకున్న లక్ష్యాలు సాధించలేకపోయామని, ఎమ్మెల్యే రాము చొరవతో సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి చెరువ కావడం సంతోషకరమని జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గుడివాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడుసుమిల్లి శ్రీనివాస్, జేఏసీ నాయకులు గుత్తా చంటి, గోళ్ళ శివ, ప్రసాద్, ఆవుల రఘు, అడ్డాల నాని,మణికంఠ ,టాక్సీ ఓనర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెదబాబు, దుర్గారావు, వ్యాన్ స్టాండ్ ప్రెసిడెంట్ గోపాలరావు,మెరుగుమల రాము, %ఎ% ప్రసాద్ మరియు రవాణా వాహన యజమానులు తదితర వాహనదారులు ఎమ్మెల్యే రాముతో కలిసి ట్రాన్స్ పోర్టు కమిషనర్ను కలిసిన వారిలో ఉన్నారు.

# ఇసుక టిప్పర్ స్కూటర్ ఢీ వ్యక్తికితీవ్ర గాయాలు



**కోసిగి జులై 22 (నవభూమి):** మండల కేంద్రమైన కోసిగి దుర్గానగర్ దగ్గర ఇసుక టిప్పర్ స్కూటర్ ను ఢీకొనడంతో దుర్గానగర్ కు చెందిన టైలర్ రాజేష్ కు తీవ్రగాయాలు అయ్యాయి..హల్వి వైపు నుండి కోసిగి మీదుగా కర్నూల్‌కు వెళుతున్న ఇసుక లోడు టిప్పర్ స్కూటర్ ఢీ కొనడంతో కడుపుకు తీవ్ర గాయాలు అయినట్లు తెలిసింది.వెంటనే కుటింబికులు కోసిగి ఆసుపత్రిలో చికిత్స చేయించి మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్ లో ఆదోని ఆసుపత్రికి తరలించారు.. యాక్సిడెంట్ వల్ల కొంతసేపు దుర్గానగర్ దగ్గర ట్రాఫిక్ జామ్ అయింది.

# ఘనంగా పి.పి రావు జయంతి



**పుల్లలచెరువు** పుల్లలచెరువు మండలంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టి నాటి నుండి నేటి వరకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన సేవకునికూటమి నాయకులు ప్రతి కార్యకర్తజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు అని ప్రకటనలో తెలిపారు

# సమస్యలకు నిలయంగా కోసిగి ఇంటిగ్రేడ్ హాస్టల్

## విద్యార్థి గదులలో వెలగని లైట్లు తిరగని ఫ్యాన్లు, అర్ధాకలితో అలమటిస్తున్న విద్యార్థులు

## వెంటనే హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్





**కోసిగి.జులై 22 (నవభూమి)** మండల కేంద్రమైన కోసిగిలో ఉన్న ఇంటిగ్రేడ్ హాస్టల్ ను అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్. ఈరేష్ మాట్లాడుతూ ఇంటిగ్రేడ్ హాస్టల్ విద్య నిలయంగా లేదని సమస్యల నిలయంగా ఉందని అన్నారు. మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు మెస్ కాస్మోటింగ్ చార్జీలు ఒక్క రూపాయి కూడా అందడం లేదని అలాగే విద్యార్థులకు ఇవ్వాల్సిన ట్రంక్ పెట్టెలు దుప్పట, గ్లాసులు దోమతెర వంటి వసతులు ఇప్పటివరకు విద్యార్థులకు ఇవ్వలేదని అన్నారు, విద్యార్థులకు గదులలో లైట్లు లేకపోవడం అలాగే తిరగని ఫ్యాన్లతో దోమలతో అల్లాడిపోతున్నారని అన్నారు. హాస్టల్ మొత్తం గదుల కిటికీలు పగిలి పోవడంతో దోమలతో విద్యార్థులు అల్లాడిపోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, హాస్టల్లో ఉన్న బాత్రూమ్స్‌ను ఉపయోగించుకోవడానికి నీళ్లు కూడా రావడం లేదు లైటింగ్స్ కూడా లేవని తెలిపారు హాస్టల్ చుట్టూ అపరిశుభ్రంగా చెత్తచెదారంతో ఉందని కనీసం వసతులు కల్పించకుండా అధికారులు హాస్టల్ వచ్చి విద్యార్థులు పలకరించి వెళుతున్నారని అన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, హాస్టల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి, విద్యార్థులకు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హాస్టల్లో నెలకొన్న అనేక సమస్యలపై అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు సంతోష్ కార్తీక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో యోగా టీచర్

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలోని సరస్వతీ స్మారక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినుల కోరిక మేరకు తన సొంత నిధులతో మాటిచ్చిన 24 గంటల వ్యవధిలోనే వ్యాయామ ఉపాధ్యాయురాలుని నియమించి తన గొప్ప మనసుని చాటుకున్నారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. బాపట్ల పట్టణంలోని సరస్వతీ స్మారక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ నెల 10/07/2025 న తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థినిలు కొంత కాలంగా తమకు వ్యాయామ ఉపాధ్యాయురాలు కొరత ఉందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కి తెలియజేశారు. విద్యార్థినిల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే గారు స్పందించి ప్రభుత్వ నియామాకం జరిగే వరకూ తన సొంత ఖర్చులతో జీతం ఇచ్చి పీఈటీని నియమిస్తాను భరోసా ఇచ్చారు. భరోసా ఇవ్వడమే కాకుండా 24 గంటల వ్యవధిలోనే పిఈటీ టిచర్ ని నియమించి ఎమ్మెల్యే ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం పట్ల విద్యార్థినులు హర్షాతిరేకాలు వ్యక్తం చేయడంతో పాటు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కి విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# చెత్త రహిత పట్టణాలలో బాపట్ల పురపాలక సంఘం మొదటి స్థానం



**మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి**

**బాపట్ల – నవభూమి :** స్వచ్ఛ భారత్-స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా చెత్త రహిత పట్టణాలలో బాపట్ల జిల్లాలో బాపట్ల పురపాలక సంఘం మొదటి స్థానం సాధించింది.అదే విధంగా రాష్ట్ర స్థాయిలో 28 స్థానంలో నిలిచింది. అందులకు కృషిచేసిన పట్టణ ప్రజలకు మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. బాపట్ల జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ వారైన . జె వెంకట మురళి ఆదేశాలతో బాపట్ల శాసనసభ్యులు .వేగేశన నరేంద్ర వర్మ సారధ్యంలో పట్టణాన్ని మరింత పరిశుభ్రతగా ఉంచే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.ప్రధానంగా ప్రజలు చేయవలసిన అంశాలను కమిషనర్ వెల్లడించారు.తడి చెత్త, పొడి చెత్త , హానికర వ్యర్థాలను వేరు చేయడం, చెత్తను రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వేయకుండా డ్రైనేజీలలో వేయకుండా, వారి నివాసాలలో ఉంచుకొని పారిశుధ్య కార్మికులకు విధిగా అందజేసే విధంగా అవగాహన కల్పించామన్నరు. అదేవిధంగా పట్టణంలో పూర్తిస్థాయిలో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించకుండా బాపట్ల పురపాలక సంఘానికి సహకరించి ప్లాస్టిక్ రహిత బాపట్లగా తీర్చిదిద్దుకోవల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా ఉండటం దానివల్ల ఎదురయ్యే దుష్పరిమాణాల గురించి ప్రజలకు అవగాహన కనిపించడం ద్వారా కొంతమేర విజయం సాధించామన్నారు.

సదరు పరిశుభ్రత నియమాలను పాటించడం ద్వారా పట్టణాన్ని మరింత స్వచంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరి కృషి అవసరమని కమిషనర్ అన్నారు.

## వైసీపీ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను

**- చేజర్ల నారాయణరెడ్డి**




**బాపట్ల – నవభూమి:** వైసీపీ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి పదవి వచ్చేందుకు విశేషంగా కృషి చేసిన ఏపీ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కి వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాపట్ల పట్టణం లోని వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్లలో కోన రఘుపతిని రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించుకోవడానికి కృషి చేస్తానన్నారు. బాపట్ల పార్లమెంటు పరిధి లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత పటిష్టం చేసి పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతుగా ఎనలేని కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం సమావేశంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగితా సుధీర్ బాబు, మండల అధ్యక్షుడు మరుప్రోలు ఏడుకొండల రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు జోగి రాజా,ఇమ్మడిశెట్టి శ్రీను,సముద్రాలు,మచ్చ శ్రీనివాస రెడ్డి, కోకి అంకి రెడ్డి,బుల్లి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏషియన్ ఛాంపియన్షిప్ పోటీలకు ఇంటర్నేషనల్ స్కేటర్ జెస్సి




**దెందులూరు.జూలై 22 నవభూమి :** ఇంటర్నేషనల్ స్కేటర్ భారత ప్రధాని పురస్కార విజేత ఎం . జెస్సి మంగళవారం ఏషియన్ ఛాంపియన్షిప్ పోటీలకు వెళ్ళింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఏషియన్ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనేందుకు కోచ్ తో పాటువెళు తున్న 9 మందిలో ఏలూరు జిల్లా దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామానికి చెందిన




మాత్రపు సురేష్ కుమార్తె జెస్సి ఒకరు.సౌత్ కొరియాలో ఈనెల23 నుంచి పది రోజులు పాటు పోటీలు జరుగుతాయి. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఏషియన్ ఛాంపియన్షిప్ పోటీలు జరుగుతాయి.పోటీల్లో విజయం సాధించాలని కుటుంబ సభ్యులు బంధువులు క్రీడా అభిమానులు ఆకాంక్షించారు.

## ఆరోగ్యవంతమైన గిరిజన తండాల ఏర్పాటే లక్ష్యం: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి,వెల్దండ జూలై 20,నవ భూమి న్యూస్:–**వెల్దండ మండ లం గానుగట్టు తండాలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేం దర్ రెడ్డి,గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు..ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ. 3,00,000/-(మూడు లక్షలతో) నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ఆదివారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూ...వెనకబడిన గిరిజన తండాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని,చాలా ప్రాంతాలలో సరైన నీటిశుద్ధి వనరులు లేక కొన్ని చోట్ల ఫ్లోరైడ్ నీరు కావొచ్చు మరికొన్ని చోట్ల ఇతర కలుషితాల నీరు కావొచ్చు ఆరోగ్యవంతమైన నీటిపై అవగాహన రాహిత్యంతో కూడా ప్రజలు వాటిని త్రాగడం వలన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని,నియోజకవర్గంలో చాలా తండాల్లో ఈ సమస్య నా దృష్టికి రావడం జరిగిందని,నా వంతు ప్రయత్నంగా ప్రతి తండాకు శుద్ధమైన త్రాగునీటిని అందించి,ఆరోగ్యవంతమైన గిరిజన తండాలే లక్ష్యంగా మా ఐక్యత ఫౌండేషన్ సేవలు ముందుకు సాగుతున్నాయని అందులో భాగంగానే ఈరోజు గానుగట్టు తండాలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందనితెలియజేశారు. నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు సందర్భంగా తాండవాసులు మాట్లాడుతూ మా గిరిజన తండా అభివృద్ధికి అడిగిన వెంటనే తమ సమస్యలు తీరుస్తున్న సుంకిరెడ్డికి ఎల్లపుడు రుణపడి ఉంటామని,మా గానుగట్టు తండాలో వెంకటేశ్వరస్వామి దేవాలయానికి గత పర్యటనలో రూ.ఐదు లక్షల విరాళం అందించి దేవాలయ అభివృద్ధికి సహకారంఅందించారని,ఆరోజు మేము మా త్రాగునీటి సమస్య గురించి చెప్పగా వెంటనే స్పందించి మాకు మూడు లక్షల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మా దాహార్తి తీసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లు వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలోవైస్ ఎంపిపి శాంతి గోపాల్ నాయక్,మాజీ సర్పంచ్ పత్యనాయక్,మాజీ ఉప సర్పంచ్ రమేష్,స్థానిక నాయకులు లోక్య, భక్య,రాజు,బీక్య,పరమేష్, తరుణ్స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో వృధాగా పోతున్న తాగునీరు

**కల్వకుర్తి,జులై 22,నవభూమి:–**న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ నుంచి తాగునీరు వృధాగా పోతున్నట్లు స్థానికులు తెలిపారు. కొంతకాలంగా నీరు వృధాగా పోతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీ ప్రజలు వాపోయారు.వాటర్ ట్యాంక్ పరిసరాలలో చెరువును తలపించే విధంగా మీరు చేరిందని పట్టణ ప్రజలు తెలిపారు.

# ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో జైలు

- భార్య మరణానికి కారణమైన భర్త అద్దంకి గంగాధరరావుకు 4 సంవత్సరాల జైలు శిక్ష
- తీర్పు వెలువరించిన రేపల్లె అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి ఎస్.పి.డి.వెన్నెల
- పోలీస్ అధికారులను, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ దూడీ



**బాపట్ల – నవభూమి:** భార్యని శారీరకంగా మానసికంగా హింసించి ఆమె ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించి, ఆమె మరణానికి కారణమైన ముద్దాయి అద్దంకి గంగాధరరావు (38 సంలు) కు 4 సంవత్సరాల జైలు శిక్ష, రూ.4,000 నగదు జరిమానా విధిస్తు మంగళ వారం రేపల్లె అసిస్టెంట్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎస్.పి.డి.వెన్నెల తీర్పు వెలువరించారు.

కేసు వివరాలలోకి వెళితే కృష్ణ జిల్లా చల్లపల్లి మండలము మంగళాపురం గ్రామానికి చెందిన జంపాని వెంకటేశ్వర రావు కుమార్తె లక్ష్మీ రేఖను చెరుకుపల్లి మండలం కనగాల గ్రామానికి చెందిన అద్దంకి గంగాధరరావుకు ఇచ్చి వివాహం చెయ్యడం జరిగింది. వీరికి ఒక అమ్మాయి సంతానం. గంగాధరరావు, అతని తల్లి దండ్రులు కుటుంబ సభ్యులు అధిక కట్నం కోసం లక్ష్మీ రేఖను తరచు శారీరకంగా మానసికంగా వేధిస్తూ, చచ్చిపోమని పదేపదే సూటి పోటి మాటలతో ఆమె ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపిస్తూ ఉండడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆమె 2018 జూన్ 22 న ఉదయం 8 గంటలకు ఉరివేసుకొని మరణించింది. ఆమె తండ్రి జంపాని వెంకటేశ్వర రావు ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి చెరుకుపల్లి ఎస్.ఐ రాజేశ్వర రావు సీఆర్.నెంబర్.185/2018 యు/ఎస్ 498(ఏ), 306 ఐ పీ సిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వేగవంతంగా దర్యాప్తు నిర్వహించి తగిన సాక్షాదారాలతో ముద్దాయిలు నేరం చేసినట్లు నిర్ధారించి అరెస్ట్ చేశారు. సంబంధిత కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.

రేపల్లె అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ జడ్జి కోర్టులో కేసు విచారణ ప్రారంభం అయినప్పటి నుండి జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు చెరుకుపల్లి ఎస్సై అనిల్ కుమార్ సాక్షులకు సరైన రీతిలో ధైర్యంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇవ్వడంతో కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మధు, నాగమల్లేశ్వ రరావు లుని కోర్టులో హాజరుపరచగా కోర్ట్ పిపి అనగాని శ్రీనివాసమూర్తి సరైన రీతిలో వాదించి ముద్దాయి పై మోపబడిన నేరాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించగా రేపల్లె అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి ఎస్.పి.డి.వెన్నెల అద్దంకి గంగాధరరావు (38 సంలు) కు 4 సంవత్సరాల జైలు శిక్ష, రూ.4000 నగదు జరిమానా విధిస్తు తీర్పు వెలువరించారు. ముద్దాయికి శిక్షపడే విధంగా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను, కోర్టు విధులు నిర్వహించే సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినదించారు.

## రవాణా శాఖలో డిఎల్ కొరకు

# డబ్బులు ఇస్తేనే అప్రూవల్!?

- పైసలు ఇవ్వని వారికి అప్రూవల్ చేయాలంటే ఆన్లైన్ పనిచేయదు
- పాస్ అవుతారు కానీ ప్రింట్ తీసుకోలేరు
- ప్రింట్ రావాలంటే పైసలు ఇచ్చుకోక తప్పదు




**ఒంగోలు,నవభూమి :** రవాణా శాఖలో డ్రైవింగ్ లైసెన్స్ కొరకు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ డబ్బులు ఇస్తేనే అప్రూవల్ చేస్తున్నారని కొందరు బాధితులు వాపోవుచున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కావాలంటే డ్రైవింగ్ నేర్చుకునే వారికి మొదట ఎల్ఎల్ఆర్ ఇస్తారు. అది వచ్చిన ముప్పై రోజుల తరువాత డ్రైవింగ్ లైసెన్స్ కోసం మరలా ఆన్ లైన్ లో అప్లై చేస్తే వారికి డ్రైవింగ్ టెస్ట్ పెడ్తారు. ఆ టెస్ట్ లో పాసైతే వారి అప్లికేషన్ ను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అప్రూవల్ చేస్తారు. అప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ వస్తుంది. ఇది డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానం. కానీ...డ్రైవింగ్ చేయడం వచ్చిన వారు కూడా రవాణా శాఖలోని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు పైసలు ఇవ్వనిదే లైసెన్స్ అంత సులువుగా ఇవ్వరనే నానుడి లేకపోలేదు. అందుకే లంచం ఇచ్చి అయినా లైసెన్సు పొందాలని లైసెన్స్ పొందగోరు వారు ఆలోచిస్తే, దళారులను ఏర్పాటు చేసి వారి ద్వారా డబ్బు వసూళ్లు చేయించాలనే దురుద్దేశంతో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఏజెంట్ వ్యవస్థను ఏర్పాటు చేశారని కొందరు బాధితులు మండిపడుతున్నారు. రోజురోజుకు వీరి వసూళ్లకు హద్దులు లేకుండా పోతున్నాయని బాధితులు వాపోవుచున్నారు. అయితే ఒంగోలులోని రవాణా శాఖలో అధిక వర్గానికి చెందిన కొందరు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అక్రమ సంపాదనలకు అలవాటు పడి బరితెగించి వసూళ్లు చేస్తున్నారని కొందరు బాధితులు ఆవేదన చెందుతున్నారు. గత నెలలో డ్రైవింగ్ లైసెన్స్ కొరకు వచ్చిన వారిలో కొందరు పాస్ అయినప్పటికీ లంచం ఇవ్వలేదని అప్రూవల్ చేయకుండా ఆపి, అప్రూవల్ చేయడానికి వీరికి మాత్రమే ఆన్లైన్ పనిచేయడం లేదని చెప్పినట్లు, వారం రోజుల తర్వాత అప్రూవల్ చేసినట్లు సమాచారం. డ్రైవింగ్ లైసెన్సులదారుల నుండి, బ్రేక్ కొరకు వచ్చిన వాహనాల యాజమాన్యం నుండి ఒక రోజులో వారు అనుకున్న సంపాదన రాకపోతే రోడ్డులెక్కి వచ్చేపోయే వాహనాలు ఆపి, వాసుళ్ళు చేసే డబ్బు పెద్ద మొత్తం అయితే చలానా వ్రాయడం, వందల్లో అయితే సొంత సంచిలో వేసుకుంటున్నారని కొందరు విమర్శ లు చేస్తున్నారు. త్వరలో నవభూమి ఆధారాలతో ఉన్నతాధికారులను కలవనుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, రహస్య తనిఖీలు నిర్వహిస్తే ఇంకా కొందరి గుట్టు బయట పడుతుందని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్లో ఏర్పాట్లను

# పూర్తి చేయాలి:జిల్లా ఇంచార్జ్ కలెక్టర్



**అనంతపురం, జులై 22 నవభూమి:** జేఎన్టీ యూలో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ అతి త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని విధాలా ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ డైరెక్టర్ శివ్ నారాయన్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ తో కలిసి అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు జరిగిన పనుల గురించి సమీక్షించారు.

రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను త్వరలో ప్రారంభించడంజరుగుతుందనితెలిపారు.దీనికై అవసరమైన మేరకు అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. ముఖ్యంగా బిల్డింగ్ సెంటర్ పరిసరాలనును పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏవైనా పెండింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు సెంటర్ లో ఇప్పటివరకు జరిగిన పనుల నాణ్యతను పరిశీలించారు. అలాగే విద్యార్థుల తరగతి గదులు, కాన్ఫరెన్స్ హాల్, ఇతర గదులనుపరిశీలించారు. సెంటర్ లో అవసరమైన మేరకుమౌలికసదుపాయాలతో పాటు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను ఏర్పాటు చేయాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే బోర్డు సమావేశం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, టాస్క్ ఫోర్స్ బృందంతో ఎం ఎస్ ఎం ఈ సమావేశం నిర్వహణ ను జిల్లా పరిశ్రమల శాఖ, గ్రామ వార్డు సచివాలయ సమన్వయకర్త తదితర అధికారులతో సమన్వయం చేసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఓ.ఎస్. డి .దీప్తి, ఆర్.అండ్.బి. ఎస్.ఈ మురళీకృష్ణ, డిఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఉద్యాన శాఖ డిడి ఉమాదేవి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, హార్టికల్చర్ అధికారి రత్నకుమార్ పాల్గొన్నారు.

## కూటమి అరాచకపాలన గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి: అనంత పిలుపు

**నార్పల సత్యనారాయణ రెడ్డికు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత సూచన**




**అనంతపురం, జులై 22 : నవభూమి:** కూటమి ప్రభుత్వం అరాచకాలు రోజు రోజుకూ మితిమీరి పోతున్నాయని, వైయస్సార్ సీపీ కీలక నేతలను టార్గెట్ చేస్తూ అక్రమకేసులు, అక్రమ అరెస్ట్ లు చేస్తూ కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ వైఎస్ఆర్సీపీ ను బలోపేతం చేయాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నాయకులకు సూచించారు. వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన నార్పల సత్యనారాయణ రెడ్డి పెద్దఎత్తున పార్టీ శ్రేణులతో వచ్చి అనంతను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఏడాది వ్యవధిలోనే ప్రభుత్వం తీవ్రమైన ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందని తెలిపారు. వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రజలకు వివరించి చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకెళ్లాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పదవులు అందుకున్న వారంతా సమన్వయంగా పని చేయాలని, మరోసారి వైసీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని సూచించారు.




## డ్రైనేజీ పూడికతీత పనులు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్





**బాపట్ల – నవభూమి :** పురపాలక సంఘ పరిధిలోని 23 వ వార్డు వివేకానంద కాలనీ ప్రధాన డ్రైనేజీ పూడికతీత పనులను మంగళవారం ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి దగ్గరుండి పరిశీలించారు. కొన్ని రోజుల క్రితం ఆ వార్డు ప్రజలు గడచిన 7,8 సంవత్సరముల నుండి డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టలేదని అందువల్ల పారుదల సక్రమంగా లేనందు వల్లన దుర్వాసన వలన ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని కమీషనర్ దృష్టికి తీసుకు రాగా తక్షణమే స్పందించిన ఆయన ఆ ప్రాంతమును పరిశీలించి గత కొన్ని సంవత్సరములుగా డ్రైనేజీ వ్యర్థాలు పేరుకుపో వడం పారుదల సక్రమంగా లేకపోవడం మునిసిపల్ కమిషనర్ స్వయంగా పర్యవేక్షించారు. వెంటనే సంబంధిత ప్రజారోగ్య విభాగ అధికారులను పిలిపించి డ్రైనేజీ పూడిక తీత పనులను చేపట్టవలసినదిగా ఆదేశించారు . మున్సిపల్ కమిషనర్ ఆదేశాలను అనుసరించి పూడిక తీత పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు పూర్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ లో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగించిన తరువాత మురుగునీటిపారుదల సక్రమంగా జరుగుతుంది. వివేకానంద కాలనీ లో డ్రైనేజీ పూడిక తీత పనులు కు స్పందించి పరిష్కరించి నందుకు ఆ ప్రాంత ప్రజలు కమిషనర్ కి ధన్యవాదాలు తెలిపారు.

## అనంతపురం జిల్లా పర్యటనలో ప్రముఖులను కలసిన తాండ్ర



**బాపట్ల – నవభూమి:** అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా మాజీ సైనికుల సమస్యల పై జిల్లా ఎస్పీ స్థానిక ఎమ్మెల్యే లను మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బృందం మర్యాద పూర్వకముగా కలిశారు.ప్రతిష్టాత్మకంగా అనంతపురం జిల్లా లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం యొక్క మొదటి రాష్ట్ర స్థాయి జనరల్ బాడి మీటింగ్ లో పలు సమస్యలపై అర్జీలను స్వీకరించిన అనంతరం తన దృష్టికి వచ్చిన జిల్లా లోని మాజీ సైనికుల సమస్యల పై అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ ఐపిఎస్ ని స్థానిక శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ తిమ్మప్ప,ఈ సి హెచ్ ఎస్ పాలిక్లినిక్ మెడికల్ అధికారి కల్నల్ ఓం ప్రకాష్ లను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా వ్యాప్తంగా మాజీ సైనికులు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వివరించి త్వరితగతిన పరిష్కారాలు చూపాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సూరెడ్డి శివకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్నం విశ్వేశ్వర రావు, రాష్ట్ర కమిటి టెక్నికల్ ఇంచార్జి అడపా శంకర్, సెంట్రల్ డివిజన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుప్రసాద్, అనంతపురం అసోసియేషన్ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, రమేష్ రెడ్డి, నల్లప రెడ్డి, బాపట్ల జిల్లా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముహమ్మద్ ఆయుబ్, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి, జాయింట్ సెక్రటరీ పి సుబ్బారావు సీనియర్ మాజీ సైనికులు సురేంద్ర, షేక్ కరిముల్లా మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## నేడు విద్యాసంస్థల బంద్

**హైదరాబాద్–నవభూమి:** విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు బుధవారం విద్యా సంస్థల బంద్ పాటించాలని పిలుపునిచ్చాయి. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్ యూ, ఏఐడీఎస్ఓ, ఏఐఎస్బి, ఏఐఎఫ్డీఎస్, ఏఐపీఎస్ యూ తదితర సంఘాల బాధ్యులు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని, ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్, ప్రిన్సిపాల్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని.. గురుకులాల సమయాన్ని శాస్త్రీయంగా మార్చాలని, పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని విద్యా శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు.

## వెయ్యి ఎకరాల్లో కోకో సాగు విస్తీర్ణానికి చర్యలు: కలెక్టర్



**అమలాపురం. జులై 22.(నవభూమి ప్రతినిధి)** జిల్లాలో 7 మండలాల్లో ప్రస్తుత సీజన్లో సుమారు వెయ్యిఎకరాలలో కోకో సాగు విస్తీర్ణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక అనుసంధానంతో చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఉద్యాన శాఖ ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్ర వేత్తలు జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా లీడ్ బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించి కోకో పర్మంటే షన్ కేంద్రం ఏర్పాటు, వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో కోకో సాగు చర్యలపై సమీక్షించారు .ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ సహజ హైబ్రిడ్ అంటూ మొక్కలను యూనివర్సి టీ ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు కొబ్బరిలో అంతర పంటగా సుమారు 200 మొక్కలను నాటా లన్నారు. విశ్వవిద్యా లయం నిర్ణయించిన మొక్క ఖరీదు రూ.7 లని, రవా ణా చార్జీలు రూ7.63 లుగా నిర్ధారిం చడం జరిగింద న్నారు. రవాణా చార్జీలు మొక్క ఖరీదునకు సంబంధిం చి నరేగా ద్వారా ఎఫ్టిఓ జనరే ట్ చేసి నిధులు చెల్లిం చాలని ఆదేశించారు. మొదటి సంవత్సరం మొక్కల సంర క్షణ నీటి సదుపాయం ఎరువుల వినియోగం సం బంధించి రూ 56,044 లు రెండవ సంవత్సరం,రూ 47,719 లు మూడో ఏడాది రూ.46,203 లు నరేగా ద్వారా నిర్వహణ నిధులు రైతుకు అందుతుంద న్నారు.ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ పి మాధవి లత సహకారంతో కోకో ఫర్మెంటేషన్ కేంద్ర ఏర్పాటు కు జిల్లా పరిశ్రమల కేంద్రం డి పి ఆర్ ను సిద్ధం చేయాలని ఆదేశించారు. సుమారు 2 ఎకరాల విస్తీర్ణంలో రూ కోట్ల అంచనా వ్యయంతో ఎక్విప్మెంట్ ఇతర పెట్టుబడి ప్రతి పాదనలు ఈ నెలాఖరు నాటికి రూపొందిం చాలని. పర్మెంటేషన్ డ్రైయిగ్, ప్రక్రియలు ప్రామాణికంగా నిర్దేశిత కాలవ్యధులలో చేపడుతూ నాణ్యమైన గింజల తయారీపై ఎంపిక చేసిన డ్వాక్రా సంఘాల మహిళ లకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. పర్మెంటేషన్ కేంద్రం ద్వారా ఉత్పత్తి అయిన గింజలను సుమారు 20 లైసెన్సుడు కంపెనీలు కొనుగోలు చేసేం దుకు అవకాశం ఉందని శాస్త్రవేత్త మాధవి లత తెలిపారు. కోకో మార్కెట్ చాలా సున్నిత మైన అంశ మని ధరలు మారుతూ ఉంటాయన్నారు కోకో గింజ లు ప్రాసెసింగ్ విధానానికి కేజీ వారీగా ప్రాసెసింగ్ చార్జీలను వసూలు చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాజేసీ నిశాంతి, ఉద్యాన అధికారులు రమణ, దిలీప్, డ్వామాపిడి మధుసూదన్ పాల్గొన్నారు.